తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
6 ఏప్రిల్ 2024
పేజీలు : 08



# హమ్మయ్యా..!

## ప్రాణహిత తీరం దాటిన గజరాజు

- **ఊపిరి పీల్చుకున్న జిల్లా వాసులు**





పెంచికల్ పేట్, ఏప్రిల్ 05(జనం సాక్షి ) కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోహల్చల్ చేసిన ఏనుగు శుక్రవారం సాయంత్రం ప్రాణహిత నది తీరం దాటి వెళ్ళిపోయినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. దింతో జిల్లా వాసులు హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నారు.కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని గత రెండు రోజులుగా హల్చల్ చేసి ఇద్దరు రైతులను తొక్కి చంపిన ఏనుగు ప్రాణహిత తీరం వెళ్లిపోయింది. మూడవరోజు పెంచికల్ పేట్ మండలంలోని గిరిజన గ్రామాల్లో పర్యటించింది. శుక్రవారం ఉదయం కమ్మర్గం పల్లె ప్రకృతి వనంలో ఏనుగు కనిపించడంతో అటవీ అధికారులు మిగతా 2లో..

# ఎందుకీ నిర్లక్ష్యం?

- **ఆందోళన చేపడితే కాని సర్టిఫికెట్లు జారీ చేయరా?**



*బెల్లంపల్లి, ఏప్రిల్ 5, (జనంసాక్షి) : ఎందుకీ నిర్లక్ష్యం? బాధితులు ఆందోళనలు చేస్తే కాని ధ్రువ పత్రాలు జారీ చేయరా? దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరు ఆందోళనలు, ధర్నాలు చేయాల్సిందేనా? ఎందుకీ పరిస్థితి దాపూరించింది? ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత తహసీల్దార్ కార్యాలయాల్లో తహసీల్దార్లు ఇతర జిల్లాలకు బదిలీ అయ్యారు. వేరే జిల్లాల నుంచి తహసీల్దార్లు మంచిర్యాల జిల్లాకు బదిలీపై వచ్చారు. ముఖ్యంగా విద్యార్థులకు సరైన సమయంలో ధ్రువ పత్రాలు జారీ చేస్తే ఏసమస్య ఉండదు. కానీ బదిలీపై వచ్చిన తహసీల్దార్లు ధ్రువ పత్రాల జారీ తీవ్ర జాప్యం చేయడం వల్ల విద్యార్థులు ఆందోళన చేసి రోడ్డెక్కే పరిస్థితులు దాపూరించాయి.*

బదిలీపై వచ్చిన తహసీల్దార్లు ఇంతక ముందు ఉన్న నిబంధనలు కాకుండా వారి సొంత నిబంధనలు అమలు చేయడం వల్ల విద్యార్థులకు సకాలంలో ధ్రువ పత్రాలు అందడం లేదు. బెల్లంపల్లి నియోజకవర్గంలో ఒక్కో మండలంలో ఒక్కో నిబంధన అమలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు కాదని తహసీల్దార్లు వారి సొంత పైత్యాన్ని ప్రజల మీద రుద్దడం వల్ల ఎన్నికలు ఎందుకు వచ్చాయి. మమ్మల్ని ఎందుకు ఆఫీసర్లు తిప్పులు పెడుతాండ్లు అని వాపోతున్నారు.

### సిబ్బందిపై నమ్మకం లేకనేనా?

ధ్రువ పత్రాల జారీలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది చేతివాటానికి పాల్పడి, తమకు ఏమి ఇవ్వడం లేదనే అక్కసుతో ధ్రువ పత్రాల జారీ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారా ? లేక ధ్రువ పత్రాలు జారీ చేస్తే మాకేంటి? అని సాగదీసి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నారా? అనే విషయంలో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఒకవేళ సిబ్బందిపై నమ్మకం లేకుంటే స్వయంగా అధికారులే క్షేత్ర స్థాయి విచారణ జరిపి ధ్రువ పత్రాలు జారీ చేయాల్సి ఉండగా, అలా చేయకుండా ధ్రువ పత్రాల జారీలో జాప్యాన్ని సిబ్బందిపై నెడుతున్నారు. ముఖ్యంగా బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి, నెన్నెల మండలాల ప్రజలు తహసీల్దార్ కార్యాలయ అధికారుల తీరుతో విసిగి పోతున్నారు. విద్యార్థులు ఏళ్ల తరబడి అంకుఠిత దీక్షతో చదివి, ఇంకా పైచదువులు కానీ, ఉద్యోగ అవకాశాలు కోసం ఎదురు చూస్తున్న తరుణంలో తహసీల్దార్ కార్యాలయ అధికారులతో తీరుతో అవకాశాలు కోల్పోతే ఆజీవిత కాల నష్టాన్ని ఎవరు భరిస్తారు. ఇప్పటికైనా తహసీల్దార్ కార్యాలయ అధికారులు తీరు మార్చుకొని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

- **జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**
- **బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి నివాళులర్పించిన కలెక్టర్..**



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం డా. బాబు జగ్జీవన్ రాం 117 వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్సి సంక్షేమ శాఖ ఆద్వర్యం లో ఏర్పాటు చేసిన వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ శ్రీనివాస్ లతో కలసి కలెక్టర్ దేశ తొలి కార్మిక శాఖ మంత్రి జగ్జివన్ రాం నిలువెత్తు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు.దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలియని తెలిపారు. దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప దార్శనికుడు బాబూజి అన్నారు. ఆయన దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారని, కార్మిక లోక పక్షపాతి అని అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ సమాజంలో అంటరానివారికి సమానత్వం సాధించడానికి జీవితాన్నే అంకితం చేశారు. నవభారత నిర్మాణానికి ఆయన అలు పెరుగని కృషి చేశారు. సమాజ అభివృద్ధి కోసం ఎన్నో కొత్త చట్టాలు, సంస్కరణలు తీసుకురావడంలో ఆయన పాత్ర మరువ లేనిదన్నారు. ప్రజలంతా సమానత్వంతో జీవించేందుకు అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న పథకాల ఫలాలు వారికి అందినప్పుడే ఆయన కల సాకారం అవుతుందని తెలిపారు. మహనీయులు లక్ష్యాల సాధన కోసం మనమంతా పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా పరిషత్ సిఇఒ రాంరెడ్డి, డిసివో సంజీవ రావు,జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సత్యవాణి, లతో పాటు సీనియర్ సిటిజన్,ఉద్యోగులు ప్రజలు,అభిమానులు పాల్గొన్నారు



# 'జనంసాక్షి'పై కథనంపై అక్కసు

- **గుమ్మడి కాయ దొంగ అంటే భుజాలు తడుంకున్నట్లు మండల కాంగ్రెస్ వ్యవహారం**
- **వార్తలో నిజాలు మాట్లాడుకుండా గ్రూప్ ల పేరుతో వార్త పై విమర్శలు**

**కాసిపేట, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకున్నట్లు ఉంది కాసిపేట మండల కాంగ్రెస్ నాయకుల వ్యవహారం. జనం సాక్షిలో మండలానికి కేటాయించిన డీఎంఎఫ్టీ నిధులను కార్యకర్తలను కాదని ఇతరులకు పనులను అమ్ముకుంటున్నట్టు నాయకుల పై వార్త రాయగా నిజమా కాదా అని నిరూపించుకోవాల్సి ఉండగా అది పక్కన పెట్టి ఎక్కడ నాయకుడి పేరు ప్రస్తావించకున్న తప్పును ఒప్పుకుని దళిత జపం చేయడం పార్టీలో వర్గాల పేరు తీయడం ఆశ్రమంలో హాస్యాస్పదంగా ఉంది. పనులు అమ్ముకున్న విషయం పక్కన పెట్టి ఎదో మాట్లాడుతున్నారు. వాళ్ల నాయకులే కబ్జాలకు పాల్పడినట్లు విమర్శిస్తున్నారు. వారు చేసిన ఆరోపణల ఆధారాలు ఇస్తే జనం సాక్షి ప్రచురించెందుకు సిద్ధంగా ఉంది. ఎదో కొందరు పెయిడ్ లీడర్స్ మాదిరి వార్తను ఖండించకుండ అర్ధ రహిత మాటలు మాట్లాడుతున్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల సమయంలో మండల నాయకుల వ్యవహారం తలనొప్పిగా మారిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నేతాజీ నగర్ దుర్గేష్ రక్తదానం

● మేమున్నామంటున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ అడ్మిన్ సురేష్ అండ్ టీం

**భైంసా మార్చ్ 06 (జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా, భైంసా పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్లో పేషెంట్ నేమ్ సోనీ వయస్సు 23 సంవత్సరాలు భర్త పేరు విట్టల్ గ్రామము తానూర్. గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ లో డెలివరీ కేసుకు బాగా హిమోగ్లోబిన్




తక్కువ అవడం వలన డాక్టర్ డాక్టర్ కాశీనాథ్ చెప్పగానే గ్రూప్ లో పోస్ట్ చేసిన వెంటనే తన వంతు సమాజం కోసం సహాయం చేస్తాను అని , నేతాజీ నగర్ కు చెందిన దుర్గేష్ స్పందించి బ్లడ్ బ్యాంక్ రక్తనిధి కేంద్రానికి వచ్చి తన అమూల్యమైన బి పాజిటివ్ రక్తం ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు దుర్గేష్ 5సార్లు రక్తం ఇవ్వడం జరిగింది. రక్తం ఇచ్చిన దాత దుర్గేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు. ఇలాగానే ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మనస్ఫూర్తిగా బ్లడ్ డోనర్ గ్రూప్ అడ్మిన్ సురేష్ అండ్ టీం కోరుకుంటున్నారు.

## హమ్మయ్యా..!

హైరాన పద్దారు.పెంచికల్ పేట్ అటవీ ప్రాంతం నుంచి తెలంగాణా మహారాష్ట్ర సరిహద్దుల్లో ప్రవహిస్తున్న ప్రాణహిత నది తీరం దాటి మహారాష్ట్రలోని చిన్న వట్రా ప్రాంతానికి వెళ్లినట్లు అధికారులు ధ్రువీకరించారు.గత రెండు రోజులుగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని పెంచికల్ పేట్, చింతల మానేపల్లి, బెజ్జుర్ మండలాల ప్రజలు ఏనుగు వల్ల మళ్ళీ ఏమి జరుగుతుందోనని ఆందోళన చెందిన ప్రజలకు, రైతులకు ఊరట లభించింది. జిల్లా అటవీ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రెండు రోజులుగా ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఏనుగును సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు చేసిన కృషి ఫలించింది.దీంతో జిల్లాలోని గిరిజన గ్రామాల ప్రజలు, అటవీ శాఖ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.ఏనుగు కోసం జిల్లా అటవీ అధికారులు, రాష్ట్ర వన్య ప్రాణుల విభాగం అధికారులు, మహా రాష్ట్రలోని ప్రత్యేక అధికారులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. కొమురం భీమ్ జిలలోని ఇద్దరు రైతుల ప్రాణాలను బలిగొన్న ఏనుగు ను సురక్షితంగా తరలించేందుకు ప్రయత్నాలు పాలించాయి. తెలంగాణా ప్రాంతంలో మహారాష్ట్రనుంచి దారి తప్పిన ఏనుగు తిరిగి ఆ ప్రాంతానికి వెళ్లిపోవడంతో గజ రాజు బాధ తప్పి పోయింది. దింతో డ్రోన్ కెమెరాల సహాయం తోఅటవీ అధికారులు ఏనుగు సురక్షితంగా తరలించేందుకు ప్రయత్నాలు చేశారు. అటవీ శాఖ అధికారులు ఏనుగును తరలించేందుకు చేసిన కృషి పలించింది.దింతో జిల్లా వాసులు ఊపిరి పీల్చుకున్నారు.

## డాక్టర్ వేణుగోపాల కృష్ణకు ఘన సన్మానం



**ఖానాపూర్ ఏప్రిల్ 05 (జనంసాక్షి) :** నంది పురస్కార గ్రహీత డాక్టర్ వేణుగోపాల కృష్ణ ను సిఐ సైదారావు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. నాన్నకు ప్రేమతో పేరుతో వేణుగోపాలకృష్ణ నిర్మించిన లఘు చిత్రం నంది పురస్కారానికి ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని ఈ సందర్భంగా సిఐ కొనియాడారు.

## తుక్కుగూడ సభను విజయవంతం చేయండి



**బెల్లంపల్లి, ఏప్రిల్ 5, (జనంసాక్షి):** నేడు తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ కోరారు. దేశ తల రాతను మార్చే కాంగ్రెస్ మేనిఫెస్టో రేపు తుక్కుగూడ సభలో విడుదల చేస్తారని అన్నారు. ఈసమావేశానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా జగ్జీవన్ రాం జయంతి వేడుకలు






**బెల్లంపల్లి, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శు క్రవారం బాబు జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ 30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్లో మంత్రిగా పనిచేసి, ఉప ప్రధానిగా, భారతదేశ అభివృద్ధి కోసం కృషిచేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రాం అన్నారు. భారత దేశ తొలి క్యాబినెట్లో మంత్రిగా పనిచేసి, 30 సంవత్సరాల పాటు కేంద్ర రక్షణ శాఖ, వ్యవసాయ శాఖ, కార్మిక శాఖ మంత్రిగా పనిచేసిన బాబు జగ్జీవన్ రాం గారు ఎన్నో ఉన్నత పదవులను అలంకరించారని అన్నారు. భారత ఉప ప్రధానిగా వారు పనిచేశారని, వారి అడుగుజాడల్లో పనిచేస్తూ దళిత సమాజాభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన సేవలను కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య, పీసీసీ సభ్యుడు చిలుముల శంకర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ మల్లారపు చినరాజం, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, రాష్ట్ర మహిళా కార్యదర్శి రొడ్డ శారద, రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శి జమ్మికుంట విజయ్, కాంగ్రెస్ సేవాదళ్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండి రాము, ఎన్ఎస్యూఐ జిల్లా అధ్యక్షుడు ఆదర్శ వర్ధన్, నాయకులు వినేష్ సొదాయ్, లెంకల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు చింతపండు శ్రీనివాస్, రొడ్డ శ్యామ్, మొగురం కన్నయ్య, ఎల్పురి శంకర్, బైరి శ్రీనివాస్, కన్నయ్య సింగ్, గోగర్ల రాజేశం. ఎస్సీ సెల్ నాయకులు మేకల శ్రీనివాస్, రామగిరి శ్రీనివాస్, దాసరి ప్రతాప్, మంతెన కొమురయ్య, కేశవులు, అరకొండ శేఖర్, కాసర్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.



### మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం బాబు జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు బొడ్డు విజయ తిరుమల, నీలి కృష్ణ, మున్సిపల్ కమిషనర్ గోపు మల్లారెడ్డి, ఏఈఈ సందీప్, టిఒ ఆశ్రిత్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**సిర్పూర్ టి ఏప్రిల్ 5 (జనం సాక్షి) :** బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా సిర్పూర్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ జగ్జీవన్‌రామ్ జయంతి ఘనంగా నిర్వహించారు.జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది. అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్కని కలిసిన ముధోల్ టీజేఎస్ ఇన్చార్జి సర్దార్ వినోద్



**భైంసా మార్చ్ 06 (జనంసాక్షి) :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్కను కలిసిన టీజేఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం, టీజేఎస్ ముధోల్ నియోజక వర్గ ఇంఛార్జి సర్దార్ వినోద్ కుమార్ ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంట్ ఎన్నికలపై ఇరువురు నేతలు చర్చించారు కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిని ఆత్రం సుగుణ గెలుపు కోసం టీజేఎస్ నేతలుఅందరినీ, కలుపుకొని అహర్నిశలు శ్రమించాలని ఆదివాసీల ఖిల్లా ఆదిలాబాద్ గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగరాలని దానికోసం సీరియస్ గా పని చేయాలని సూచించారు మిత్ర పక్షంగా కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపులో కీలక పాత్ర పోషించాలని సూచించారు. కార్యక్రమంలో నేతలు సర్దార్ వినోద్ కుమార్,రతన్ రావు, ఇందిర శోభన్, సామ రామ్ మోహన్ రెడ్డి ,నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## పోలీసుల కవాతు



**చింతలమానేపల్లి, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** మండలంలోని బాబాపూర్, రవీంద్రనాగర్ గ్రామాలలో సీఆర్పీఎఫ్, టీఎస్పెస్పి, దళాలతో కలిసి కౌటాల సిఐ షాదిక్ పాషా ఆధ్వర్యంలో పోలీస్ కవాతు నిర్వహించారు, రవీంద్రనాగర్–1బస్టాండ్ ఆవరణంలో వాహన తనిఖీ నిర్వహించి వాహన దారులకు మీరు నడిపే వాహానాలకు వాహన ప్రతాలు అన్ని సరిగ్గా వుండాలని హెల్మెట్ తప్పనిసరిగ్గ వడాలని రోడ్డు సేఫ్టీ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చింతలమానేపల్లి ఎస్.ఐ నరేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల జీవిత చరిత్రను అన్ని వర్గాల వారు తెలుసుకోవాలి

● జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ

**ములుగు ప్రతినిధి,ఏప్రిల్05(జనం సాక్షి):** మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకుని వెళ్లాలని, వారి చరిత్రను, వారు చేసిన త్యాగాలను మనమంతా తెలుసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ అన్నారు.శు క్రవారం ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనం సమావేశ మందిరం లో షెడ్యూల్ కులాల



అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు, వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి తుల రవి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్‌రామ్ జీవితం ఆదర్శనీయం

- ఎస్పీ కిరణ్ ఖరే..



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో, (జనంసాక్షి):** బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో మాజీ ఉపప్రధాని సమతావాది డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల కోసం బాబు జగ్జీవన్‌రామ్ కృషి చేశారన్నారు. జగ్జీవన్‌రామ్ అందరికీ అదర్శప్రాయుడని కొనియాడారు. వివక్ష లేని సమాజం కోసం జగ్జీవన్ రామ్ కృషి చేశారని, దేశ పురోభివృద్ధికి పునాదులు వేశారన్నారు. కుల రహిత సమాజం కోసం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్‌రామ్ కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి ఏ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఏఆర్ స్పెషల్ పార్టీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ముప్పనపల్లి సహాయ నిధి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**కన్నాయిగూడెం, ఏప్రిల్ 5 (జనం సాక్షి) :** ముప్పనపల్లి గ్రామనికి చెందిన శ్రీరాముల రఘుపతి కొడుకు శ్రీరాముల భరత్ వారం రోజుల నుండి కడుపు నొప్పితో బాధపడుతూ వరంగల్ హాస్పిటల్ అడ్మిట్ కాగా అఫెండెక్స్ అని డాక్టర్స్ నిర్ధారించారు 24 గంటలలో ఆపరేషన్ చెయ్యాలి ఖర్చులు లక్ష రూపాయలు అవుతాయాని చెప్పారు రఘుపతి కుటుంబం వృత్తి మంగలి కావడంతో హాస్పిటల్ ఖర్చులు పెట్టుకునే స్తోమత లేక దాతల సహాయం కోరగా ముప్పనపల్లి సహాయ నిధి టీం దాతల సహాయంతో శుక్రవారం రోజున వరంగల్ హాస్పిటల్ కు వెల్లి భరత్ ను పరామర్శించి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో సహాయ నిధి సభ్యులు ఎండి ఫైజోద్దీన్ వనం ప్రకాష్ ఎండి ఏజాజ్ అక్కినపల్లి రవి పాల్గొన్నారు.

## స్వామి వారికి వెండి పాదాలు సమర్పణ



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 05 , (జనం సాక్షి ) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగు లు వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం రోజున స్వామి వారికి చిల్పూర్ గుట్ట వడ్డే గూడెం కు చెందిన పల్లపు శ్రీనివాస్ నిరోష, నిహాల్ ,కృష్ణ,కుటుంబ సభ్యు లు స్వామివారికి 10 వేల విలువగల వెండి పాదాలు సమర్పించారు. అన్న దానం కార్యక్రమా నికి 10 విరాళం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న, అర్చకులు బి రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచా ర్యులు, ఆలయ సిబ్బంది రమేష్,వీరన్న, విశాల్,కృష్ణ, శేఖర్, మహేష్,పాల్గొన్నారు.

## హనుమకొండ కలెక్టరేట్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**వరంగల్ ఈస్ట్ ఏప్రిల్ 05 (జనం సాక్షి) :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిని వెలిగించిన అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి , ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, డిఆర్ఓ వై. వి. గణేష్,సోషల్ వెల్ఫేర్ డిడి నిర్మల, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి, ఏప్రిల్ 05(జనం సాక్షి) :** మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మాజీ అంబేద్కర్ సంఘం ఉత్సవ కమిటీ చైర్మన్ మాడుగుల అశోక్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్116 జయంతి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ బాబు జగ్జీవన్ రామ్ వారి .. చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడని సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన రాజకీయ, సామాజిక విప్లవయోధుడని మాజీ ఉప ప్రధాని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ అంబేద్కర్ సంఘం ఉత్సవ కమిటీ చైర్మన్ మాడుగుల అశోకు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్,సంఘ సంపత్,మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, మేకల లాజర్ స్, శనిగరం సదానందం, బొల్లంపల్లి సుకుమార్, గుడికద్దుల పూర్ణచందర్, కండే చిరంజీవి,మాడుగుల రమేష్, మాడుగుల గోపి, మజ్జిక సంపత్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


## తుక్కుగూడకు తరలిరావాలి



**ఏటూరునాగారం, ఏప్రిల్ 05(జనంసాక్షి) :** మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న హాజరైనారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న మరియు మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య మాట్లాడుతూ... ఈ భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని మన మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ , మండల ఉపాధ్యక్షులు చెన్నూరి బాలరాజు, బ్లాక్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డోంగిరి మధుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ఇద్దరికి తీవ్ర గాయాలు**



**చిట్యాల ఏప్రిల్ 5 (జనంసాక్షి):** మండలంలోని చల్లగరిగ గ్రామ శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. జూకల్ గ్రామానికి చెందిన కురుమిళ్ళ రాజయ్య (58), కురిమిళ్ళ శంకర్, మూల సాయి రెడ్డిలు బైక్ పై చల్లగరిగ నుండి జూకల్ వైపుకు వస్తున్నారు. ఈ క్రమంలో బైక్ రోడ్డుపై ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజయ్య అక్కడికక్కడే మృతి చెందగా, శంకర్, సాయి రెడ్డిలకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సెకండ్ ఎస్సై శాఖహాన్ పేర్కొన్నారు.

## గుంజేడు ఆలయంలో బహిరంగ వేలం పాట

- డీడీలు సమర్పించి వేలంపాటలో పాల్గొనాలి
- బిక్షమాచారి ఆలయ నిర్వహణ అధికారి



**కొత్తగూడ ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని 2024-25సంవత్సరంకు గాను గుంజేడు ఆలయంలో సామాగ్రి అమ్మడం కోసం వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహణ అధికారి బిక్షణాచారి ప్రకటన ద్వారా విడుదల చేశారు.వేలం పాటలో పాల్గొనేవారు ఈ నెల 8 న ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సదరు దేవస్థానము వద్ద టెండర్ ఫారము కొరకు రూ 500 చెల్లించి రశీదు,షెడ్యూల్ ఫారం పొందాల్సి ఉంటుందని సూచించారు.షెడ్యూల్ ఫారం ను ఈ నెల 10 న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు దేవాలయంలో ఉన్నటువంటి సీలువేసిన బాక్సులో వేయాల్సిందిగా కోరారు.తదుపరి వచ్చిన పారం లను స్వీకరించబడదని తెలిపారు.మధ్యాహ్నం 12 -10 నిముషలకు సీల్డ్ టెండర్ బహిరంగ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని అన్నారు.వేలంపాటలో పాల్గొనేవారు ముందస్తుగా డీడీలను సమర్పించి వేలంలో పాల్గొనాలని అన్నారు. వేలంపాట పూర్తి వివరాలు :కొబ్బరికాయలు, ఫోటోలు, పూజాసామాను అమ్ముకోవడం(3లక్షల డి డి). తలనీలాలు సేకరించుకునే హక్కు (3లక్షల డి డి),కిరణం శీతల పానియాలు మనియారమ్ అమ్ముకొను హక్కు (50 వేలు డి డి) ,ధాన్యం,పత్తి సేకరించుకునే హక్కు (30 వేలు డి డి) ,కొబ్బరి ముక్కలు సేకరించుకునే హక్కు (30 వేలు డి డి),చీరలు,వడిబియ్యం,చిరుధాన్యములు ప్రోగు చేసుకునే హక్కు (30 వేలు డి డి) లను వేలం రూపంలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.వేలంలో పాల్గొనేవారు ఒక పారంకు ,ఒక డీడీ కి మాత్రమే అవకాశం ఉంటుందని తెలిపారు.పూర్తి వివరాల కోసం ఆలయ నిర్వహణ అధికారి ఫోన్ నెంబర్ 9490392953 ను సంప్రదించాల్సిందిగా కోరారు.

## కానూరి వర్ధంతి సభను విజయవంతం చేయండి

- బయ్యారంలో ఈ నెల 10న కానూరి 9వ వర్ధంతి సభ




**కొత్తగూడ ఏప్రిల్ 5 జనంసాక్షి :**అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ కానూరి వెంకటేశ్వరరావు 9వ వర్ధంతి సభను అరుణోదయ సాంస్కృతిక సమైక్య తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో ఈ నెల 10న బయ్యారంలో జరుగు సభను విజయవంతం చేయాలని కోరుతూ మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో యాదగిరి యుగంధర్ అఖిలభారత రైతు కూలి సంఘం మండల ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ శ్రీశైలం పాల్గొని మాట్లాడుతూ కానూరి వెంకటేశ్వరరావు( తాత) 9వ వర్ధంతి సభను ఏప్రిల్ 10న బయ్యారంలోని కామ్రేడ్ గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి మంగన్న, పిన్నింటి నారాయణరెడ్డి, ఇర్పా ముత్తన్న, పోతుగంటి లక్ష్మయ్య, రాయపూరి కొమురయ్య,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర విటమిన్ లపై విద్యార్థులకు అవగాహన



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 05 (జనం సాక్షి)** చాణక్య విద్యా నికేతన్ హై స్కూల్ లో విద్యార్థులకు వివిధ రకాల ఆరోగ్యకర విటమిన్ లపై అవగాహన కార్యక్రమం కరస్పాండెంట్ అత్య వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా హస్తకళల మరియు ప్రదర్శన, విద్యార్థులచేతయారు చేయించిన డ్రాయింగ్ ప్రతిమలు మరియు కుండలపై అలంకరణ పండ్లతో కూరగాయలతో ఉపయోగాలు, ఆరోగ్యకరమైన విటమిన్ లపై అవగాహన కల్పించి విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు. నాన్ వెజ్ తింటే జీర్ణం అవడానికి ఎక్కువసమయం పడుతు ందని తెలిపారు. అచ్చ వినోద్ కుమార్ పేరెంట్స్ ను ఉద్దేశిస్తూ పిల్లలను నిత్యం గమనిస్తూ చెడు చెడు మార్గాలకు బానిస కాకుండా ఈ మధ్యకాలంలో గంజాయి హెరాయిన్ చాక్లెట్ల రూపకంగా మత్తుమందులనుదుకాణాలలోనమ్ముతున్నారని వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ హేమ ప్రవీణ్ రహీం శ్వేత సంధ్య ఇర్ఫాన్ శైలజ కోమల మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల పెన్నిధి డా.బాబు జగ్జీవన్ రాం



**నెరడిగొండ ఏప్రిల్5( జనంసాక్షి)** బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం డా.బాబు జగ్జీవన్ రాం చేసిన కృషి మరువలేనిదని అంబెడ్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని తేజపూర్, గుత్పల మండల కేంద్రంలో పిఆర్టియు నాయకులు దళిత సంఘాల ఆధ్వర్యంలో డా.బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతిని ఘనంగా నిర్వహి ంచారు.ముందుగా డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాడిత పీడిత నిమ్న జాతి వర్గాల కోసం అయన చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు.ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోఅంబెడ్కర్ యువజన సంఘం దళిత సంఘాల నాయకులు పిఆర్టియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 5, (జనంసాక్షి)** :బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం మైలారం గ్రామంలో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభి ంచారు. రైతులు పండించిన దా న్యాన్ని ఐకేపీ ఆధ్వర్యంలోని వరి కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ దాన్యానికి 2230/-, బీ రకా నికి 2183/-, అందిస్తున్నామని ఐకేపీ సీసీ సువర్ణ తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయిం చాలన్నారు. ఈకార్య క్రమంలో అంజన్న, సాయిబాబా గ్రామైఖ్య సంఘాల అధ్యక్షురాళ్లు లక్ష్మి, మల్లక్క, వీవోఏ భీమన్న, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## వరంగల్ సిపి ఆఫీసులో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 05 (జనం సాక్షి)** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ భారత రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి దేశ శక్తిని ప్రపంచం ముందు వుంచారు. ముఖ్యం అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామని పోలీస్ కమిషనర్ తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన వారిలో డీసీపీ లు అబ్దుల్ బారి, రవీందర్, జనగామ ఎ. ఎస్పీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీ లు రవి, సంజీ వ్తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఐలు, పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రాజకీయాలపై ఉన్న ప్రేమ, రైతులపై లేదు

### రైతు సత్యాగ్రహ దీక్షలో బీజేఎల్పీ నేత మహేష్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్05,జనంసాక్షి,,** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయ ఉన్న శ్రద్ధ రైతులపై లేదని, సర్కార్ కు ముందుచూపు లేకపోవడంతోనే పంటలు ఎండిపోయాయని బీజేఎల్పీనేత నిర్మల్ శాసనసభ్యుడు యేలేటి మహేశ్వరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ డిఓ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన రైతు సత్యాగ్రహ దీక్షలో ఆయన మాట్లాడుతూప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా.. సాగు నీరు, విద్యుత్ సరఫరా విషయంలో నిర్లక్ష్యం చేశారని,ఎన్నికల సమయంలో అన్నదాతలకు అబద్ధపు హామీలు ఆశ చూపి అధికారంలోకి వచ్చారని అన్నారు.ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలుకు నోచుకో లేదని, రూ. 2 లక్షల రుణమాఫీ ఇవ్వలేదని,పంటకు రూ. 500 బోనస్ ఇవ్వలేదని,రూ. 15000 రైతు భరోసా సాయం ఇవ్వలేదని,కౌలు రైతులకు రూ. 12000 సాయం ఇవ్వలేదని,సాగు నీరు లేదు, సబ్సిడీలు లేవు.ఇప్పుడు పంటలు ఎండిపోతే పరిహారం ఇచ్చే దిక్కు లేదని ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.వెంటనే పంట నష్ట పోయిన రైతులకు సాయం అందించాలని,రైతులకు ఇచ్చిన హామీల విషయంలో అన్నదాతలకు క్షమాపణ చెప్పాలని,దమ్ముంటే హామీలు అమలు చేశాకే లోక్ సత్తా ఎన్నికల ప్రచారానికి రావాలని,లేకుంటే ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ నేతలను ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ముధోల్ శాసన సభ్యుడు రామారావు పటేల్,బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్,అయ్యన్నగారి రాజేందర్,సాదం అరవింద్, రాజేందర్,ఒడిశెల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2 లక్షల పంట రుణ మాఫీ వెంటనే చేయాలి ముధోల్ బిజెపి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్





**భైంసా మార్చ్ 06 జనం సాక్షి** నిర్మల్ జిల్లా,.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ రైతుల కష్టాలను పట్టించుకోకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ అసమర్థపాలన కారణంగా రాష్ట్రంలో కరువు పరిస్థితుల ఏర్పడినట్లు తెలిపారు మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ సక్రమంగా అమలు చేయడం లేదని దుయ్యబ ట్టారు .రైతులకు రూ.2 లక్షల పంట రుణమాఫీ, రైతు భరోసా,క్వింటాలు వరికి రూ. 500 బోనస్ చెల్లించాలి. ధాన్యం బోనస్ వంటి పలు అంశాల ఊసేలేదన్నారు. ప్రభు త్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎకరానికి రూ.25 వేల పంట నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. కాంగ్రెస్ గేట్లు తెరవడం కాదని అభివృద్ధి, సంక్షేమానికి గేట్లు తెరవాలని హితవు పలికారు. కాంగ్రెస్ సర్కారు విధానాలు రైతులకు నష్టం కలిగించేలా ఉన్నాయని ఆరోపించారు. రైతుల సమస్యలను పట్టించుకోకపోత రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెఎల్పీ నేత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు, కిసాన్ మోర్చా అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పలు మండలాల అధ్యక్షులు, వివిధ మోర్చా అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు , జడ్పీటీసీలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు బిజెపి నాయకులు సీనియర్ నేతలు కార్యకర్తలు రైతులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సి.వి రామన్ యంగ్ జీనియస్ అవార్డ్ అందుకున్న సిద్ధార్థ్ రాజ్



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 05 (జనం సాక్షి)** సామాజిక సేవాసంస్థ సుచిరిండియా ఫౌండేషన్ 31వ సర్ సి.వి రామన్ టాలెంట్ సెర్చ్ పరీక్షను జాతీయ మరియు రాష్ట్ర స్థాయిలో, వివిధ పాఠశాలల్లో నిర్వహించింది. దేశ వ్యాప్తంగా మరియు తెలుగు రాష్ట్రాల పరిధిలో నిర్వహించిన 31వ జాతీయ స్థాయి సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షల్లో 1500పాఠశాలల నుండి ఒక లక్ష మంది విద్యార్థులు పరీక్షలో పాల్గొన్నారు. అందులో 16 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, 16 మంది స్టేట్ ర్యాంక ర్స్‌కి, అలాగే 396 మంది విద్యా ర్థులకు డిస్ట్రిక్ ఫస్ట్ ర్యాంకర్స్, టీచర్లకు 8మందికి గురు బ్రహ్మ అవార్డ్స్, రాష్ట్ర స్థాయి మెడల్స్ మరియు జిల్లా స్థాయి ర్యాంక్స్ వచ్చిన యువ టాలెంట్ విద్యా ర్థులకు హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని, శ్రీసత్య సాయి నిగమాగమంలో అవార్డులు ప్రదానం చేశారు. అందులో భాగంగా వరంగల్ జిల్లా దేశాయిపేట రోడ్డులో ఉన్న “సంఘమిత్ర టెక్నో స్కూల్” లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థి కందికొండ సిద్ధార్థ్ రాజ్ రాష్ట్ర వ్యాప్తంగా 4వ ర్యాంకు, వరంగల్ జిల్లా మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా హైదరాబాద్ లోని సాయి వేడు కల మందిరంలో నిర్వహించిన అవార్డ్స్ ఫం క్షన్ లో ముఖ్య అతిథి ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ రెడ్డి, అలాగే ప్రముఖ గేయర చయిత, ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ చేతుల మీదుగా సిద్ధార్థ్ రాజ్ అవార్డ్ అందు కున్నట్లు స్కూల్ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధార్థ్ రాజ్ మాట్లాడుతూ సంఘమిత్ర టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ మహేందర్ సార్, వెంకట్ రెడ్డి సార్, స్కూల్ టీచర్ల ప్రోద్బలంతో జిల్లా ర్యాం కు సాధించాను అని వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# నాలుగేళ్లుగా పేదల కడుపు నింపుతున్న అమ్మఒడి

## నాలుగో వార్షికోత్సవం జరుపుకున్న సభ్యులు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలోని అమ్మఒడి ఎన్జిఓ పేదల కడుపు నింపుతూ తన సేవలను నాలుగేళ్లు పూర్తి చేసుకుంది. మానవ సేవే మాధవ సేవ అన్న సూక్తిని స్పూర్తిగా తీసుకుని అమ్మ ఒడి ఎన్జిఓ ఫౌండర్ అజ్మీరా మోహన్ సహకారంతో బెల్లంపల్లి బ్రాంచి 05-04-2020 ఆదివారం రోజున ప్రారంభించబడింది. అమ్మ ఒడి ఎన్జిఓ అన్నదాత ప్రాజెక్ట్ సేవా సంస్థ అభాగ్యుల ఆకలి తీర్చింది. లాక్ డౌన్ కోవిడ్-19 సమయంలో యాచకులకు, వలస కూలీలకు, దినసరి కూలీలు, వృద్ధులు, కరోనా బాధితులు, వారి సహాయకులకు ఆహారం అందజేస్తూ మానవత్వాన్ని చాటుకుంది. బెల్లంపల్లి కేంద్రంగా ప్రతి ఆదివారం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ సమీపంలో సుమారు 200 మంది అన్నార్థులకు పట్టెడన్నం పెడుతుంది. కరోనా సమయంలో సింగరేణి యాజమాన్యం సహకారంతో సింగరేణి కళావేదిక ఆవరణలో భోజనాలు వండి, అక్కడే ప్యాకెట్లలో నింపి ఎంపిక చేసిన ప్రాంతాలకు వేళ్ళి, కరోనా నిబంధనలు పాటిస్తూ, అందజేస్తూ సేవలందించింది. కోవిడ్ కేర్ అసుపత్రి ప్రాంగణంలో కరోనా బాధితుల సహాయకులకు, రైల్వే స్టేషన్ ఏరియా, కాల్ టెక్స్ ఏరియాల్లో, యాచకులు, ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, ఆహారం అందించింది. కాంటా చౌరస్తా వద్ద భవన నిర్మాణ కార్మకులు, దినసరి కూలీలు, హమాలీలు, పేదలు, యాచకులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేసింది. బస్తీల్లో వృద్ధాప్యం పైబడి ఒంటరిగా జీవిస్తున్న వారికి, అనాథలకు ఆహారం అందిస్తూ భోజనం మెనూలో పౌష్టికాహారం ఉండేలా చూస్తూ, జీర లేదా వైట్ రైస్, ఆ రెండు లేకపోతే ఆలు బిర్యాని, రెండు రకాల కూరలు, సాంబారు, పెరుగు, మజ్జిగ, గుడ్డు, అవసరాలకు అనుగుణంగా ఒక్కోసారి జిలేబిని ఇస్తూ పోషక విలువలు కలిగిన ఆహారానికి ప్రాధాన్యత ఇస్తూ అడపా దడపా మాంసాహారాన్నీ కూడా పెడుతూ పేదలకు పట్టెడన్నం పెట్టింది. ఇప్పటి వరకు 245 వారాలు పూర్తి చేసి బెల్లంపల్లి పట్టణంలో వివిధ కార్యక్రమాలలో భాగంగా మిగిలిన ఆహారం పదర్థాలను సుమారు 500 కార్యక్రమాలలో నిరుపేద ఇండ్లలో పంపిణీ చేసింది. ఇంతే కాకుండా శీతాకాలంలో దాతల సహాయంతో యాచకులకు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసింది. బెల్లంపల్లి పట్టణంలో అధిక వర్షాల కారణంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలోని బాధితులకు బట్టల పంపిణీ, అన్నదాన కార్యక్రమం చేపట్టింది. అమ్మఒడి సభ్యులు వారం రోజులు 150 మందికి సహాయం అందించారు. పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు మజ్జిగ పంపిణీ, 6వ తరగతి విద్యర్థులు ఎంట్రెన్స్ రాస్తున్న వారికి వారి తల్లిదండ్రులకు అన్నదానం, ప్రభుత్వ 100 పడకల అసుపత్రిలో అల్పాహార పంపిణీ, పోలీసులు నిర్వహించిన రక్తదానం శిభిరంలో అమ్మ ఒడి సభ్యులు పాల్గోని రక్తదానం చేశారు. కోవిడ్ -19 లాక్ డౌన్ లో నిరుపేదలకు, కళాకారులకు దండనాయకుల నాగబాల సురేష్ కుమార్ సినిమా నిర్మాత, దర్శకులు,రచయిత, నటులు సహకారంతో 150 మందికి 9 రకాల నిత్యావసర సరుకులు అందజేశారు. బెల్లంపల్లి పట్టణంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న 70 మంది విద్యార్థినీ విద్యార్థులకు తోడే పద్మరెడ్డి, కృష్ణ రెడ్డి సహకారంతో ప్రతి శని, ఆదివారం అన్నదానం చేస్తూస్తున్నారు. కార్యక్రమంలో తొమ్మిది మంది సభ్యులతో మొదలై 40 మంది సభ్యులను భాగస్వాములుగా చేర్చుకుంది. అమ్మ ఒడి ఎన్జిఓ బెల్లంపల్లి బ్రాంచి మేనేజర్ హనుమాండ్ల మధుకర్, భార్య సువర్ణ, కూతురు అమూల్య, బోయిని రవి, అరెపెల్లి సాయి కృష్ణ, సాయిరుక్విన్, రోషన్, చంటి, తాళ్ళపెళ్ళి రాజేందర్, జంజర్ల దినేష్ కుమార్, ఎండి రెహన, ఎండీ జాఫర్ ఖాన్, హనుమాండ్ల పోచయ్య - మల్లక్క, నారాయణ, రాజేశం - సరిత, భూలక్ష్మి, చెంధు, నాగుల సురేష్, రజీత, ప్రక్యాత్, కీర్తి, రమేష్, దోమల మధుకర్ - జ్యోతి, అభిరామ్ సాయి, సాయిశృతి, కుడికాల రాజు, తేజ ఆశ్వీనీ, లెంకల శ్రావణ్ కుమార్, గన్నెవరం తిరుమల చారి, ఎండీ అయ్యాజ్ సజ్జు, రొడ్డ హరి, ఇటిక్యాల మధుకర్, బుకాల రంజిత్ కుమార్, ఏజాజ్, ఎండీ యుసుఫ్, చెందుపట్ల లింగమూర్తీ, ముల్కాల చంద్రయ్య, ములుకుట్ల శ్రీనివాస్, చింతకుంట్ల రాజేందర్ రెడ్డి, ఇప్ప నరేష్, రంగ సురేష్, మేదరి రవి, బెల్లకొండ వెంకటేష్, పసలేటి వెంకటేష్, బియాల ఉపేందర్, సిద్దమల్ల రఘు, కాంధారి ప్రభాకర్, మేడిపల్లి రమేష్, తిరుపతి, సబ్బని అక్షయ్, హనుమాండ్ల సాయి, వాసాల లక్ష్మీ, జయ, అడిచెర్ల రాజు, నిచ్చకోల గురుమూర్తి, ఇందారం పోశం, కీర్తీ కల్పన, కామేర శివ,మారాతి నవీన్, కెశబోయిన శ్రీనివాస్, ఎండీ ఖధీర్, భోజనం తయారీ నుంచి అన్నార్థులకు ఆహార పొట్లాలు అందించే వరకు అలుపెరగకుండా శ్రమించారు. రోటేషన్ పద్దతిలో అన్నదాత ప్రాజెక్ట్ లో పాలు పంచుకున్నారు. దాతల ప్రోత్సాహంతో అన్నదాత కార్యక్రమానికి దాతలు సంపూర్ణంగా సహకరిస్తున్నారు. అమ్మఒడి ఎన్జిఓను ముందుకు నడిపిస్తున్నది పూర్తిగా దాతలే, ఒక్కోవారం ఒక్కో దాత ఆర్థిక వితరణ చేసి ప్రోత్సాహిస్తున్నారు. కొందరు పేరు చెప్పుకోని గుప్తా శాశ్వత దాతలు, శాశ్వత దాతలు, దాతలు విదేశాల నుండి కూడా అన్నదానం నిర్వహణకు తోడ్పాటు అందించటం ఆనందం కలిగిస్తున్నది. దాతల సహకారం ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుతుంది. ఈకార్యక్రమాలకు దాతలే మా దేవుళ్ళు అంటే కూడా అతిశయోక్తి కాదని మేనేజర్ మధుకర్ అన్నారు. అమ్మఒడి సభ్యల సహకారం లేనిదే ఈ కార్యక్రమాలు ముందుకు సాగేవి కావని, ఎవరికి వీలైనప్పుడల్లా వారు వచ్చి ఈ కార్యక్రమంలో సేవలు అందిస్తూ సహకరిస్తున్నారన్నారు. దిక్కులేని వారికి పట్టెడన్నం పెట్టడం ఎంతో తృప్తిని కలిగిస్తున్నదని మధుకర్ వివరించారు.



## 4వ బెటాలియన్ లో ట్రైనీ కానిస్టేబుల్ లకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం




**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 05 (జనం సాక్షి)** బెటాలియన్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న 453 మంది టి ఎస్ ఎస్ పి ట్రైని కానిస్టేబుల్ లకు కమాండెంట్ శ్రీ డి. శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ బేగంపేట్ వారి డాక్టర్ల బృందం సి పి ఆర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కమాండెంట్ శిక్షణలో ఉన్నటువంటి కానిస్టేబుల్ లను ఉద్దేశించి మాట్లాడుతూ ఈరోజుల్లో గుండెపోటు అనేది సర్వ సాధారణమైందని వయస్సు తో సంబంధం లేకుండా అప్పుడే జన్మించిన బిడ్డ నుండి 100 సంవత్సరాల నిండిన వ్యక్తుల వరకు వస్తుందని కాబట్టి ట్రైనింగ్ సమయం లోనే కానిస్టేబుల్ లకు సిపిఆర్ పై అవగాహన కల్పించడం వలన భవిష్యత్తులో తమ చుట్టూ ఉండే ప్రజల ప్రాణాలను కాపాడడానికి వీలవుతుందని అన్నారు. కావున ప్రతి ట్రైనీ కానిస్టేబుల్ ఈ శిక్షణ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీనివాసరావు, వీరన్న , యూనిట్ హాస్పిటల్ డాక్టర్ అన్వేషణీ, మెడికవర్ హాస్పిటల్ బేగంపేట వైద్యులు డాక్టర్ వెంకటేష్ , వినోద్ కుమార్ ,రూబెన్ ,సతీష్ కుమార్, ఇతర బెటాలియన్ ఉన్నతాధికారులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు నిరసన దీక్షను విజయవంతం చేయాలి

## బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి



**నల్లబెల్లి ఏప్రిల్ 05 (జనం సాక్షి):** నేడు నర్సంపేట గెస్ట్ హౌస్ నందు జరగబోయే రైతు నిరసన దీక్షను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నిరసన దీక్షను చేపడుతున్నట్లు వివరించారు. గతంలో ప్రకృతి వైపరీత్యం కారణంగా దెబ్బతిన్న మిర్చి, ఇతర పంటలకు నష్టపరిహారం కింద రైతులకు రూ. 25 వేలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం వరి, మొక్కజొన్న పంటలకు క్వింటాకు రూ.500 బోనస్ ను వెంటనే రైతులకు అందించాలని కోరారు. రెండు లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేయాలన్నారు. రైతు బీమా, రైతు బంధు,కౌలు రైతులను ఆదుకోవడంతోపాటు వ్యవసాయ యంత్రికరణ సబ్సిడీని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్ రావు, మాజీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ మోహన్ రావు, క్లస్టర్ బాధ్యులు శివాజీ, మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

## యువ మోర్చా అధ్యక్షుడిగా గుండు రాజేష్ నియామకం



**మంగపేట ఏప్రిల్ 05(జనంసాక్షి)** బీజేపీ మండల యువ మోర్చా అధ్యక్షుడిగా గుండు రాజేష్ ఎన్నిక కాగా శుక్రవారం బీజవైఎం ములుగు జిల్లా అధ్యక్షుడు నాగరాజు నియామక పత్రాన్ని బిజెపి జిల్లా కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ పాల్గొన్నారు.ఈ ఎన్నిక సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు యువ మోర్చా మండల అధ్యక్షుడిగా నియమించిన యువ మోర్చా జిల్లా అధ్యక్షులు నాగరాజుకు అలాగే జిల్లా పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం,అజ్మీరా కృష్ణవేణి లింగంపెల్లి శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్షులు పల్నాటి సతీష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలల్లో మండలంలో బిజెపి పార్టీకి మెజారిటీ ఓట్లు వచ్చే విధంగా మూడోసారి నరేంద్ర మోడీ ని ప్రధానమంత్రి చేయటంలో మండలం కీలక పాత్ర పోసిస్తానని అని రాజేష్ తెలిపారు.

# అపూర్వ సమ్మేళనం

### పందొమ్మిదేళ్లకు కలిసిన స్నేహితులు

### చిన్ననాటి సంగతులు గుర్తు చేసుకొని మురిసి పోయారు



**బెల్లంపల్లి, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో శుక్ర వారం మహత్తర ఘట్టం ఆవిష్కృతమైంది. నెన్నెల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల 2005 - 2006 పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులంతా ఒకేచోట చేరి ఆజ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. దాదాపు పందొమ్మిది సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిన్ననాటి నుంచి కలిసి మెలిసి తిరిగి, స్కూల్లో చేసిన అల్లరి పనులు, సార్లతో తిన్న దెబ్బలు, మననం చేసుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలు ఉపాధ్యాయులతో పంచుకున్నారు. ఉపాధ్యాయులకు పూల మాలలు వేసి శాలువాలతో సన్మానించి, మెమోంటోతో సత్కరించారు. ఈకార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు శ్రీరాంబట్ల రామ్మూర్తి, గోపాల కిష్టయ్య, శంకరయ్య, మధురాణి, ప్రమీల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్ రావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరి ని కలిసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగరబోయిన శ్రీరాములు




**స్టేషన్ ఘన్పూర్ , ఏప్రిల్ 05 , (జనం సాక్షి ) :**మాజీ ఉప ముఖ మంత్రి, శాసనసభ్యులు కడియం శ్రీహరిని హనుమకొండలోని ఆయన నివాసంలో స్టేషన్ ఘన్పూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరబోయిన శ్రీరాములు యాదవ్,మీదికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏదునూరి రాజు,రత్నాకర్ రెడ్డి తదితర నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, ఆయన కూతురు కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నార ని,దీనితో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నార ని అన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో మాదిరిగా కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు,గ్రామ యూత్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్స్ వాహనాన్ని హనుమకొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్ అకస్మిక తనిఖీలు



**భీమదేవరపల్లిబీఏప్రిల్ 05 (జనం సాక్షి)** ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబం ధించిన 108 అంబులెన్స్ వాహనాన్ని శుక్రవారం హనుమకొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శివకుమార్, ఎమర్జెన్సీ మెడికల్ ఎగ్జిక్యూటివ్ ఎం. లక్ష్మణ్ ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అత్యవసర సమయంలో వినియోగించే వైద్య పరికరాల పనితీరు, ఇంజక్షన్స్,మందులు, సంబంధిత రికార్డులు పరిశీలించారు. ముఖ్యంగా ఎండాకాలంలో వడదెబ్బ కేసులు వచ్చే అవకాశం ఉంటుంది కనుక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు,అత్యవసర పరిస్థితుల్లో అందించే వైద్య సేవలు, రోడ్ యాక్సిడెంట్లు, పాముకాటు, గర్భిణీ స్త్రీలు అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ ను ప్రజలు వినియోగించు కోవాలని అన్నారు. వీరి వెంట ఈఎంటి మేకల రవి, పైలెట్ బి పవన్ కళ్యాణ్ నాకు సూచనలు చేశారు. సిబ్బంది యొక్క పనితీరుపై వర్షం వ్యక్తం చేశారు.

# ఆగని మొరం వ్యాపారం



**నేరడిగొండ ఏప్రిల్5(జనంసాక్షి)** మండల ంలోని తర్ణం(బి) మంగలమోట తోపాటు పలు గ్రామ ప్రభుత్వ అటవీ భూమి శివారంలో అక్రమ మొరం దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా రాత్రి పగలు తేడాలేకుండా అనుమతులు లేకు ండా దర్జాగా అక్రమంగా మొరం తవ్వకాలు కొనసాగుతున్న గాని సంబం దిత అధికారులు పట్టించుకోకుండా చూసి చూడనట్లు వ్యవహ రిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా ఇష్టారాజ్యంగా మొరం మట్టి తరలిస్తూ లక్షలాది రూపాయలను ఆర్జిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండికొడ్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మొరం మాఫియా డాన్ రియల్ఎస్టేట్ వ్యాపారులు సైతం లాభపడ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దర్జాగా పట్టపగలే మొరం మట్టి తవ్వకాలు అధికారుల అండతో జరుగుతుందన్నట్టు అనుమానాలు రేకేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. అందుకని అధికారులు ఇప్పటికైన స్పందించి మొరం మాఫియా నుంచి అక్రమ తవ్వకాలకు పులుస్టాప్ వేయాలని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ప్రజలపై ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి

## గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీ స్సులతో ప్రజలు, గౌడ కులస్తులు సుఖ సంతోషాలతో ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ అన్నారు. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో గౌడ కులస్తులు, గీత కార్మికుల ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ రూ. 5016 లు విరాళం అందించారు. ఆ మొత్తం నగదును రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా బుర్ర రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల, గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అని పూర్వం నుండి గౌడ కులస్తులు ఎల్లమ్మ తల్లిని ఇలవేల్పుగా కొలుచు కుంటూ ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పూజలు నిర్వహిస్తామని, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దయవల్ల ఈ సంవత్సరం వర్షాలు బాగా పడి పంటలు బాగా పండాలని, గౌడ కులస్తులు ,గీత కార్మికులతో పాటు గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని బుర్ర రమేష్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల జేఏసీ ముఖ్య సలహాదారు బుర్ర కుమారస్వామి గౌడ్,గౌడ సంఘాల



జేఏసీ నాయకులు మాచర్ల నర్సయ్య గౌడ్,శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ అధ్యక్షులు పాలకుర్తి వెంకట స్వామి గౌడ్, ఉపాధ్యక్షులు బొడిగే అశోక్ గౌడ్, కమిటీ సభ్యులు బుర్ర శంకర్ గౌడ్, పాలకుర్తి ప్రవీణ్ కుమార్ గౌడ్, మాచర్ల సంతోష్ గౌడ్, తాళ్లపల్లి మహేందర్ గౌడ్, తాళ్లపల్లి దేవేందర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

## పూలమాల వేసిన జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రవి

**స్టేషన్ ఘన్ పూర్ , ఏప్రిల్ 05 , ( జనం సాక్షి ) :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండలంలోని తాటికొండ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షుడు మారపాక నాగరాజు అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జడ్పిటిసి మారపాక రవి హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా మారపాక రవి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్త,భారత మాజీ ఉపప్రధాని బాబుజగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయ వేత్తగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాల పోరాటం చేసిన సంస్కరణ శీలియని తెలిపారు. దేశ రాజకీయ



చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన గొప్ప దార్శ నికుడు బాబూజి అన్నారు. బాబుజగ్జీవన్ రామ్ సమా జంలో అంటరానివారికి సమానత్వం సాధించడానికి జీవితాన్నే అంకితం చేశారని, నవభారత నిర్మాణానికి ఆయన అలు పెరుగని కృషి చేశారని, సమాజ అభివృ ద్ధికోసం ఎన్నో కొత్త చట్టాలు,సంస్కరణలు తీసుకురావ డంలో ఆయన పాత్ర మరువ లేనిదన్నారు. ప్రజల సంక్షే మంకోసం నిర్వహిస్తున్న పథకాల ఫలాలు వారికిఅంది నప్పుడే ఆయన కల సాకారం అవుతుందని అన్నారు. మహనీయులు లక్ష్యాల సాధన కోసం మనమంతా పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి మారపాక రామ చందర్ . కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డా.బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి

**భీమదేవరపల్లి ఏప్రిల్05 (జనం సాక్షి)** భీమదేవరపల్లి క్రాస్ వద్ద అంబేద్కర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ కమిటీ చైర్మన్ పచ్చునూరి కరుణాకర్ సభ అధ్యక్షులు నిర్వహించారు ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులు హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెం పెల్లి అయిలయ్య,మాజీ ఎన్ఎస్ యు జిల్లా అధ్యక్షులు కొలుగూరి రాజు,



బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ మొదటి క్యాబినెట్ సభ్యుడైన జగ్జీవన్ రామ్ బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన స్వాతంత్ర సమరయోధుడు సంఘ సంస్కర్త. నలభై ఏళ్ల పాటు భారత పార్లమెంట్ లో వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా కూడా వ్యవహరించారు అని అన్నారు. భారత రాజ్యాంగంలో ప్రతిష్టాత్మకమైన సామాజిక న్యాయం సూత్రాల యొక్క ప్రాముఖ్యత పై చాలా బలమైన ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మంది లో ఈయన కూడా ఉన్నారు వారి దేశం కోసం అనేక ఉద్యమాలు చేశారని కొనియా డారు . ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ అధ్యక్షులు గజ్జల రమేష్,వరంగల్ నగర అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తూముల సదానందం ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డబ్బా శంకర్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు సాగంటి వెంకటేశ్వర్లు,ఎలుక పెల్లి శ్రీనివాస్,సాతూరి , సాతూరి చిరంజీవి,ఎర్ర రాజేష్, సాతురిసదానందం,తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవిత చరిత్రను అందరూ తెలుసుకోవాలి



**మంగపేట ఏప్రిల్ 05 (జనంసాక్షి)**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి (117 వ) వేడుకలను అంబేద్కర్ మండల సంఘం ప్రధాన కార్యదర్శి బసారికాని హరికృష్ణ అధ్యక్షతనశుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన%శీ% సమావేశ మందిరంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బసారికాని హరికృష్ణ మాట్లాడుతూ, మహనీయుల జీవితం నుంచి మనం వారి పనితీరు,వారు దేశం కోసం చేసిన త్యాగాలు తెలుసు కోవడానికి ఇట్టి కార్యక్రమాలు దోహదపడతా యని అన్నారు.మనదేశం దృఢంగా ఉంటూ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పిస్తూ, అన్ని మతాల, వర్గాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసించే వాతావరణం ఏర్పడడానికి మనం రచించుకున్న రాజ్యాంగం రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు అని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ దేశ రక్షణ శాఖ మంత్రిగా పనిచేశారని, కీలక సమయంలో సరిహద్దులను కాపాడి దేశాన్ని ఒక్కటి చేసిన మహనీయుడని, రాజకీయాల్లో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి హరికృష్ణ పేర్కొన్నారు.దేశ స్వాతంత్య్ర ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్తగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు.డాక్టర్బాబు జగ్జీవన్ రామ్ అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఆల్ జర్నలిస్టు పెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎర్రం స్వామి హాజరయ్యారు. అలాగే ఈ కార్యక్రమంలో దికొండ కాంతారావు అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ,పరికి శ్రీనివాస్ ఏడిఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, గంగ్గెర్ల రాజ రత్నం అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు గుగ్గిళ్ల సురేష్,ఎమ్మార్పీఎస్ నాయకులు దాసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు



**భీమదేవరపల్లిబీఏప్రిల్05(జనం సాక్షి)** భీమదేవరపల్లి మండలం లోని ముల్కనూరు అంబేద్కర్ కూడలి వద్ద బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతిని భీమదేవరపల్లి ప్రజాసంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి స్వీట్ పంపించి ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధానిగా ఉండి అన్నగారిన పేదల కోసం ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగినది.10 సంవత్సరాలకు ఉన్న రిజర్వేషన్లను ఎల్లకాలం ఉండాలని పోరాటం చేసిన భారత స్వతంత్ర సమరయోధుడు మన బాబు జగ్జీవన్ రామ్ ఇంకా చెప్పుకుంటే పోతే ఆనాటి కాలంలో అంటరానితనానికి అక్షరాస్యతకు దూరంగా ఉన్నటువంటి కులాలు దళిత మాదిగ కుటుంబం నుంచి బడుగు బలహీన అన్నగారిన వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బయలు దేరినటువంటి మహానాయకుడు బాబు జగ్జీవన్ రామ్ ను ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ,అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్,తాళ్ల పెల్లి మధుకర్ అడ్వకేట్, ఎమ్మెస్ పి భీమదేరిపల్లి మండల అధ్యక్షులు పార్నందుల సురేష్, దళిత సంఘం నాయకులు తాడూరి చిరంజీవి ,కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ సికా బాబు,తెలంగాణ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ముల నగేష్,అంబేద్కర్ సంఘ నాయకులు కొమ్ములరవీందర్,కండే ,కొమ్ముల రాజు, తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

## జిల్లాకలెక్టర్ భవేష్ మిశ్రా

జయశంకర్ భూపాలపల్లి



**జిల్లా బ్యూరో, (జనంసాక్షి):**డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలనిజిల్లాకలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ముఖ్య అతిథిగా హాజరై డా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని చిట్ట చివరి పేద కుటుంబం వరకు అభివృద్ధి సంక్షేమ పథకాలు చేరే విధంగా అధికారులు కృషి చేసినప్పుడే మహనీయుల ఆశయాలు సాధించినట్లు అవుతుందని జోస్యం చెప్పారు.విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డా"బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శనమని అన్నారు.బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం, కలకత్తా విశ్వవిద్యాలయంలో జగ్జీవన్ రామ్ విద్యనభ్యసించారని, 1936 సంవత్సరం నుండి 1986 వరకు దాదాపు 50 సంవత్సరాలు సీనియర్ పార్లమెంటేరియన్ గా పనిచేసిన ఏకైక వ్యక్తి జగ్జీవన్ రామ్ అన్నారు. 1946లో జగ్జీవన్ రామ్ నాటి జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో ప్రజల మన్ననలు పొందారని అన్నారు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మికమంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా సామాజిక న్యాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచబడిందని అన్నారు.45 సంవత్సరాలకు పైగా వివిధ శాఖల క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని, ముఖ్యంగా జగ్జీవన్ రామ్ 1971 ఇండో-పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నారని, ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు మార్గం సుగమం ఏర్పడిందనని అన్నారు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ మంత్రిగా తన రెండు పదవీ కాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం అన్నారు. నేటి తరం యువతకు డా"బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయనించి మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్ , డిపిఓ నారాయణరావు,తహసిల్దార్లు, ఎంపీడీవోలు వివిధ కులసంఘాల నాయకులుఆర్.భద్రయ్య, బి.సారయ్య, సంతోష్ నాయక్ , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సహెూద్యోగికి నివాళులర్పించిన తోటి ఉద్యోగులు



**కొత్తగూడ ఏప్రిల్ 5 జనంసాక్షి:** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలోని జాతీయ ఉపాధి హామీ పథకంలో టెక్నికల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నాగార్జున ఇటీవల హఠాత్ మం ̆ణం చెందడం జరిగింది.అతని ఆత్మ శాంతి చేకూరాలని చిత్రపటం వద్ద తోటి ఉద్యోగులు నివాళులు అర్పించి మౌనం పాటించడం జరిగింది.అనంతరం ఏపీఎం బీమ్లా నాయక్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా నాగార్జున టెక్నికల్ అసిస్టెంట్ గా ఈ మండలానికి సేవలు అందించి ప్రజలతో కలివిడిగా ఉండే వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకోవడం జరిగిందని అన్నారు.ఈరోజు లేకపోవడంతో చాలా బాధగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్స్ రాధిక, కోటేశ్వరరావు,ఫీల్డ్ అసిస్టెంట్ వినయ్,సంగి సోమయ్య, విజేందర్, అశోక్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం, కాంగ్రెస్ వైపు దేశ ప్రజల చూపు

## మాజీ జెడ్పిటిసి లింగాల జగదీశ్ చందర్ రెడ్డి



**జనగామ బ్యూరో, మార్చి 05(జనంసాక్షి ):** బిజెపి పాలనలో దేశ ప్రజలు విసిగిపోయారని, త్వరలో రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిచి రాహుల్ గాంధీని ప్రధాని చేయడం ఖాయమని మాజీ జెడ్పిటిసి సభ్యులు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారతదేశ పాదయాత్రకు ప్రజలు కార్యకర్తలు అఖండ జన నిరంజనం లభిస్తుందని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే పార్టీగా కాంగ్రెస్ కు రాహుల్ పాదయాత్రతో గొప్ప గుర్తింపు దక్కిందన్నారు. ఈనెల 6న శనివారం హైదరాబాదులోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర బహిరంగ సభకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి రావాలని ఆయన వివరించారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్ళినందుకు వాహనాలను సమకూర్చునున్నట్లు ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను కోరారు.

# విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొన్న సిరికొండ,గండ్ర



**చిట్యాల ఏప్రిల్ 5 (జనంసాక్షి)** మండలంలోని జూకల్ గ్రామంలో నిర్వహించిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేదమంత్రోచ్చారణాల మధ్యన నిర్వహించిన శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి సీతారామ లక్ష్మణ హనుమంత సమేత విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో తెలంగాణ తొలి శాసనసభాపతి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన చారి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పాల్గొని ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ప్రత్యేక పూజలు చేయించి దేవత మూర్తులకు సంబంధించిన ప్రతిష్టాపన యంత్రాలను మధుసూదన చారి చేత గద్దెలపై పెట్టించారు ఆయన చేతుల మీదుగా విగ్రహాలను ప్రతిష్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ దైవం వెంకటేశ్వరుడు సీతారామ లక్ష్మణ సమేత దేవతమూర్తుల అనుగ్రహం గ్రామంలో మెండుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దైవ కృపను పొంది గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యములతో భోగ భాగ్యాలతో తులతూగలని ఆయన భగవంతున్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో జెడ్పిటిసి గొర్రె సాగర్,బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్, జెంబుల చెంద్రమొగిలి, చిదిరాల స్కైలాబ్ ,తణుకు మధు, కర్రే అశోక్ రెడ్డి, కన్యాబోయిన అశోక్, గొల్లపల్లి రాజు, చెంద్రమోగిలి, మాజీ సర్పంచ్ మహేందర్, రవి, పువ్వాటి హరికృష్ణ, అరవిందరెడ్డి, ఉప్పుల కిరణ్ ,గురుకుంట్ల కిరణ్ ,వేణువంక శ్రీదేవి, రాయిని శ్రీకాంత్ ,పుష్పక్క ఎండీ జిలాని, వెంకటేష్,రాజిరెడ్డి, బిక్షపతి, నర్సింగరావు, వెంకట్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్05( జనంసాక్షి):-**ములుగు జిల్లా కేంద్ర ంలో గల జిల్లా పోలీస్ కార్యాల యంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా డా. శబరిష్ పూలమాల వేసి నివాళులర్పించారు. సమానత్వం అంటరానితనం నిషేధం జమీం దారు వ్యవస్థ రద్దు వంటి వాటిపై పోరాడుతూ సామాజిక రాజకీయ ఉద్యమాలను ఏకకాలంలో నడిపి దళితుల అభ్యున్నతికై పనిచేసిన వ్యక్తి స్వాతంత్ర్య సమరయోధుడు ,దళితుల ఐకాన్ అయిన జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు మరియు సామాజిక వేత్త,గొప్ప న్యాయవాది,సమాజంలోని అణగారిన వర్గాల కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన జగ్జీవన్ రామ్ "స్ఫూర్తికి మూలం" అని ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ సతీష్ జిల్లా హెడ్‌క్వార్టర్స్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏనుగు దాడిలో మరణించిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పెంచికల్ పేట్, ఏప్రిల్ 05(జనం సాక్షి** )మండలంలోని కొండపల్లి గ్రామంలో గురువారం తెల్లవారుజామున ఏనుగు దాడిలో మృతి చెందిన కారు పోషన్న కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించి, ఆర్థికసాయం అందజేసిన .సిర్పూర్ నియోజకవర్గ ఇంచార్జి రావి శ్రీనివాస్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సంబంధిత అటవీ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వెంటనే బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున 10 లక్షల రూపాయలు,ఎక్స్‌గ్రేషియా,కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ అనిల్ గౌడ్ గారు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వార్ల తిరుపతి, మండల మాజీ సర్పంచి ఉపసీ సంజీవ్,మండల అధ్యక్షులు బోయార్ బండన్న,మండల యూత్ అధ్యక్షులు ఏలకరి లచ్చన్న, ఎస్టీ సెల అధ్యక్షులు సుంకే తిరుపతి ,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**చిట్యాల ఏప్రిల్ 5 (జనంసాక్షి)** మండల కేంద్రంలో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు దళిత బాంధవుడు గొప్ప సంఘసంస్కర్త, దేశానికి అనేక సేవలు అందించిన భారత దేశ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్,ఉపాధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ మండల నాయకులు గురుకుంట్ల కిరణ్, పాముకుంట్ల చందర్, గుర్రపు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకుడు అక్కెనపల్లి బాలరాజు

**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 05 , (జనం సాక్షి) :**పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజా ర్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయ కుడు,మాజీ ఎంపీటీసీ అక్కెనపల్లి బాలరాజు కోరారు. మండలంలోని తాటికొండ శ్రీ సీతా రామ చంద్రస్వామి దేవస్థాన ంలో అక్కెనపల్లి బాలరాజు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గెలవాలని, మాజీ సీఎం కెసిఆర్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంత రంజనగామఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షు డు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, కార్య కర్తల సన్నాహకసమావేశానికి ముఖ్యఅతిథిగా జనగా మ జిల్లా నాయకులు అక్కెనపల్లి బాలరాజు పాల్గొని మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ లో జరగుతున్న రాజ కీయ పరిస్థితులను ఉద్దేశించి రేపు జరగనున్న ఎంపీ లోకసభ ఎన్నికలలో,లోకల్ బాడీ ఎన్నికలలో ఏ విధం గా ఎదుర్కోవాలి అన్న సందేశాన్ని తెలియజేశారు. కడియం శ్రీహరి చేసిన మోసాన్ని ప్రతి



ఒక్కరూ కూడా గుర్తుపెట్టుకొని, దిగమిం గుకొని, ఎలాగైనా బిఆర్ఎస్ పార్టీ గెలుపుకి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. పార్టీక ష్టకాలం లోఉన్నప్పుడు నాయకులు ,కార్య కర్తలు అధైర్య పడకుండా, బిఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటూ గ్రామాల్లో పార్టీని బలోపే తం చేస్తూ వరంగల్ పార్లమెం ట్ ఎన్నికల్లో పార్టీని గెలిపించుకొని బిఆర్ఎస్ పార్టీని మోసంచేసిన నాయకులకు తగిన గుణపాఠం చెప్పాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో జిట్టే గూడెం గ్రామశాఖ అధ్యక్షుడు సునావత్ జైపాల్ నాయక్, జిట్టే గూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ బానోత్ రవీందర్ నాయక్, రామాలయ దేవస్థానం మాజీ చైర్మన్ మేకల మల్లేశం, తాటికొండ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు నీల కుమార్,బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ మారపా క ప్రశాంత్ రాజ్,మాజీఎంపిటిసి బానోతు బాలునాయ క్, ముదిరాజు సంఘ పెద్దలు నీల వెంకటనర్సు, బిఆర్ ఎస్ నాయకులు మారపాక నాగరాజు ,మారపా కజోజీ, రాంచందర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య వైద్యం పై ప్రభుత్వాల నిర్లక్ష్యం

### కోర్ కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ

**ఖానాపూర్ ఏప్రిల్ 05 (జనంసాక్షి)**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య వైద్యంపై నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఎస్ డి ఎఫ్ కోర్ కమిటీ సభ్యుడు, తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్య వైద్యానికి బడ్జెట్ లో కేటాయించాల్సిన శాతాన్ని కేటాయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రభుత్వాల తీరుపై దుయ్యబట్టారు. ప్రజల వద్ద ఉన్న ఆయుధం ఒకే ఒక్కటని అది ఓటు హక్కు అని అన్నారు. ఓటు హక్కును సరైన పాలకులకు వినియోగించి పాలగవర్గాన్ని పరిపాలనలోకి తెచ్చినట్లయితే అన్ని సవ్యంగా కొనసాగుతాయి అన్నారు. మన భవిష్యత్తుపై దృష్టి సారించి ప్రభుత్వాలను గద్దెనెక్కించాలని సూచించారు. బీ ఆర్ ఎస్ పాలన విద్యా వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లనే కుప్పకూలిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి కావాల్సినంత బడ్జెట్ ను కేటాయించాలని సూచించారు. తెలంగాణ జాగో పేరుతో అరణ్యంలోని ఆదివాసీలను అవగాహన పరుస్తున్నామని ఈ



సందర్భంగా చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త, తెలంగాణ విద్య పరిరక్షణ కమిటీ సభ్యురాలు తమ్మినేని నిర్మల, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు మహేందర్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవు

### వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు

**వెంకటాపూర్(రామప్ప )ఏప్రిల్05 (జనంసాక్షి) :**-గూడ్స్ వాహనాల్లో ప్రయాణికులను తరలిస్తే చర్యలు తీసుకోక తప్పదని వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు వాహనదారులను హెచ్చరించారు శుక్రవారం ఆయన వెంకటాపూర్ పాలంపేట గ్రామాల మధ్య వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చల్ల రాజు ఆధ్వర్యంలో పోలీసులు రహదారి వెంట వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు వాహనదారుల వాహన పత్రాలను సైతం పరిశీలించి వదిలేశారు. ఈ క్రమంలో రహదారి వెంట కూలీలతో వస్తున్న గూడ్స్ వాహనాన్ని ఎస్సై ఆపారు గూడ్స్ వాహనంలో వివిధ పనుల నిమిత్తం కూలికి వెళ్లి వస్తున్న వారు పరిమితికి మించి ఉండడంతో సదరు గూడ్స్ డ్రైవర్ కు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రైవేటు వాహనాల్లో పరిమితి నుంచి కూలీలను తీసుకెళ్లడం వంటి చర్యలకు పాల్పడితే



కచ్చితంగా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వాహనదారులు తమ తమ విధివిధానాలను అనుసరించి నడుచుకోవాలని సూచించారు. పరిమితికి మించి కూలీలను తీసుకెళ్లడం మూలంగా ప్రమాదాలు సంభవించి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని అన్నారు ప్రైవేట్ వాహనదారులు కచ్చితంగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు.